తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
19 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# సమస్యల పరిష్కారానికి గ్రామాలకే వస్తా

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- ధర్మారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తో కలిసి రైతులకు వ్యవసాయ పనిముట్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**పెద్దపల్లి/ధర్మారం,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
ప్రజల సమస్యలను పరిష్కరించడానికి గ్రామాలకే స్వయంగా వస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శనివారం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సుమారు రూ.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు లిమంత్రి అట్లూరు లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతోలి కలిసి శంకుస్థాపన చేసి, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు.విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ఎర్రగుంటపల్లిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మారం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసి, 75 శాతం ట్రైబల్ విద్యార్థులకు, 25 శాతం ఇతర వర్గాలకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు.మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని, ఇది యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా వారంలో మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.
మొక్కజొన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైతే ధర్మారం మండల కేంద్రంలో కూడా మక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించడం అభినందనీయమని తెలిపారు. ధర్మారం మార్కెట్ కమిటీ పరిధిలో సుమారు రూ.2 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా కార్మికుల కొరత ఉండడంతో లోడింగ్ వేగం కొంత తగ్గే అవకాశం ఉందని, రైతులు సహకరించాలని కోరారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 48 గంటల్లో చెల్లింపులు జరిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.అనంతరం మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఒకరికి షాదీ ముబారక్ చెక్కు, పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు,డి.సి.ఓ.శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల శాఖ శ్రీనాథ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



### ఏఐ సాంకేతికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలి

**పెద్దపల్లి,ఏప్రిల్ 18 (జనంసాక్షి) :**
ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. ప్రతి అధికారి,సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.శనివారం జిల్లాలో నిర్వహించిన ఏఐ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు పరిమితంగా కాకుండా, అందులో నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింప జేయాలని అన్నారు.ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమాలకు సమయ పాలనతో హాజరై, పూర్తి స్థాయిలో పాల్గొనాలని, నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ ,సంబంధిత అధికారులు,అన్నీ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



# జనగణన పనులను సమయానికి పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జూలపల్లి, ధర్మారం మండలాలలో సమీక్ష సమావేశాలు

**జూలపల్లి,ధర్మారం,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
జనగణన 2027 కార్యక్రమాన్ని సమయపాలనతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.శనివారం జూలపల్లి, ధర్మారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలలో జనగణన ఏర్పాట్లపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా హెచ్.ఎల్.బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్) నిర్ధారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి 300 ఇండ్లు లేదా 800 జనాభాకు ఒక హెచ్.ఎల్.బీగా విభజించి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ధర్మారం మండలంలో మొత్తం 87 హెచ్.ఎల్.బీలు ఉన్నాయని, ఏ బృందంపై అదనపు భారం లేకుండా సమానంగా పనులను విభజించినట్లు తెలిపారు. ప్రతి హెచ్.ఎల్.బీని మ్యాప్ సక్రమంగా గుర్తించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.ఈసారి జనగణనలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని

మిగతా 2లో

# పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామంలో పిచ్చి కుక్క దాడిలో తోడెంగుల నిహాన్స్, కొయ్యడ ఓదెలు, నారాయణ తీవ్ర గాయాలపాలయ్యారు. రెండు సంవత్సరాల నీ హన్స్ ఇంటి ముందు నిలబడి ఉండగా ఆకస్మాత్తుగా కుక్క దాడి చేయడంతో భుజం, చెంపపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పిచ్చా అందిస్తున్నారు. గ్రామంలో కుక్కల బెడదతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు..

## ఎన్యూమరేటర్ సూపర్వైజర్లకు
# శిక్షణ కార్యక్రమము

**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
సెన్సెస్ 2027 లో భాగంగా మొదటి దశ యందు చేపట్టబోవు ఇండ్ల గణనను సుల్తానాబాద్ గ్రామీణ ప్రాంతానికి సంబంధించినటువంటి శిక్షణా తరగతులను సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు తహసీల్దార్ ఎండి బషిరుద్దీన్ మొదటి బ్యాచ నకు 18 ఏప్రిల్ 2026 నుండి 21 ఏప్రిల్ 2026 వరకు జరుగు శిక్షణా తరగతులను ప్రారంభించారు.

వార్తా లోపలి పేజీలో

# పురస్కార గ్రహీత కు సన్మానం

**జనం సాక్షి రాయికల్ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి, సర్వే జన ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్న చెరుకు మహేశ్వర శర్మ ను రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.తమ పాఠశాలకు చెందిన తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ రాష్ట్ర స్థాయిలో కందుకూరి వీరేశలింగం పంతులు గారి స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకోవడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,అయిత పద్మ,గుండేటి తరంగిణి ఏనుగు రజిత, పుర్రె రమేష్,సంగాత్రి శోభ యం.డి.రాజమహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## కూలీలను సొంత పనులకు వాడుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆరోపణల వెల్లువ

**ముత్తారం,ఏప్రిల్ 18 (జనంసాక్షి):** ముత్తారం మండలంలోని ఒక గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ స్వంత పనులకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ పనులకు హాజరుకావాల్సిన కూలీలను పని సమయంలో అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి, మొదట ఫోటో క్యాప్చరింగ్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.ఆ తర్వాత కూలీలను వ్యక్తిగత పనులకు మళ్లించి, తిరిగి పని ప్రదేశానికి తీసుకువచ్చి రెండోసారి ఫోటోలు తీస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వేతనాల విషయంలోనూ అన్యాయం వ్యక్తిగత పనులు చేయించినప్పటికీ కూలీలకు పూర్తి వేతనాలు అందడం లేదని బాధితులు వాపోతున్నారు. కొంతమంది కూలీలు భయంతో తమ సమస్యలను బయటపెట్టడానికి వెనుకంజ వేస్తున్నారని సమాచారం. అధికారుల పర్యవేక్షణ లోపం? ఈ వ్యవహారం అధికారుల నిర్లక్ష్యం వల్లే జరుగుతోందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నతాధికారుల ప్రోత్సాహంతోనే ఇలాంటి చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.నిధుల దుర్వినియోగంపై అనుమానాలు గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అవుతున్నాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పని చేయని సమయంలో కూడా హాజరు చూపించి నిధులు మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉపాధి హామీ పథకం అసలు ఉద్దేశ్యాన్ని కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు ఉచిత ఆయుర్వేద శిబిరం

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో ఆయుర్వేద స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వనాధ మహర్శి,మాత రిసెర్చి ఇనిస్టూట్, స్వచ్చంద సంస్థ, హైదరాబాదు ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆర్.సి.ఓ.ఏ క్లబ్లో ఈనెల 19న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు నిర్వహించనున్నారని సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంలో ఆయుర్వేద స్పెషలిస్టు ప్రత్యేకించి వివిధ వ్యాధులకు, అనారోగ్య సమస్యలకు, చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈవైద్య శిభిరము ఉచితముగా నిర్వహించనున్నారు. మందులకు నామ మాత్రము వెల తీసుకొనున్నారు. వివరాలకు డాక్టర్ విశ్వనాధ మహర్శి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం 9849574706 సంప్రదించగలరు.ఈ అవకాశమును సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత, పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగించుకొనగలరని పేర్కొన్నారు.

## తల్లి పిల్లల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పోషకాహారం పంపిణీ

### సర్పంచ్ కనుముల వేంకటేష్



**మల్లాపూర్, ఏప్రిల్ 18(జనంసాక్షి)** మండలం లోని వేంకట్రావుపేట అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో వచ్చిన గర్భిణీ బాలింతలకు బాలామృతం కోడిగుడ్లు పోషకాహారం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కనుమూల వెంకటేష్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా సరఫరా చేస్తున్న నిత్యవసర సరుకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలు గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకున్నట్లయితే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్య కరంగా ఉంటారని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి.ఆరోగ్య కార్యకర్త కోమల. కార్యదర్శి సురేష్ . అంగన్వాడి టీచర్స్ వై సంధ్యారాణి. తోట జమున పద్మ నాయకులు బైన ప్రశాంత్. ఆశ కార్యకర్తలు రాణి. రమ. పిల్లలు తల్లులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### హరిపురం సర్పంచ్ మెంగని సమత

**ముత్తారం ఏప్రిల్ 18(జనంసాక్షి) :** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హరిపురం సర్పంచ్ మెంగని సమత అన్నారు.శనివారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామలో ర్యాంప్ ప్రాజెక్టు అలీఫ్ మహిళ శక్తి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందనిఅన్నారు.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న వివిధ స్వయం ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు.కుట్టు మిషన్ కేంద్రం సద్వినియోగం చేసుకొని స్వశక్తితో ఆర్థిక స్వలంబనసాధించాలన్నారు. మహిళాభివృద్ధికోసం ర్యాంప్ ప్రాజెక్టు అలీఫ్ మహిళ శక్తిద సంస్థ ద్వారా స్వయం ఉపాధి కోసం ఎన్నో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసిందని కుట్టు మిషన్ నేర్చుకుని కుటుంబానికి ఆసరాగా



నిలవాలన్నారు.అనంతరం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ని సీసీ, మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీసీ ఎల్లమ్మ, వార్డు సభ్యురాలు ఎజ్జ లత తోపాటు మహిళ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన కృష్ణవేణి విద్యాసంస్థలు

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కృష్ణవేణి విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో మరో గొప్ప విజయాన్ని సాధించి తమ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లాయి. లీడ్ ఎక్సలెన్సీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ శిక్షా అవార్డుల్లో ఈ విద్యాసంస్థలు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలపై నిర్వహించిన సమగ్ర సర్వేలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు, సంస్థ నిర్వహణలో ఉన్న నాణ్యత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ కఠినమైన ఎంపిక ప్రక్రియలో కృష్ణవేణి విద్యాసంస్థలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మొదటి స్థానానికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది.హైదరాబాద్లోని నోవోటేల్ హోటల్లో ఘనంగా నిర్వహించిన




అవార్డు కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు రామకృష్ణ, రాజిరెడ్డి, సత్యనారాయణ, శైలజ తదితరులు పాల్గొని అవార్డును స్వీకరించారు. ఈ అవార్డును నేషనల్ లీడ్ గ్రూప్ సీఈవో సుమిత్ మెహతా మరియు సౌత్ జోన్ ఇంచార్జ్ శ్రీకాంత్ వర్మ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ఈ విజయం ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత స్థాయిలను చేరుకునేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ అవార్డు గోదావరిఖని, రామగుండం ప్రాంతాలకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, కృష్ణవేణి విద్యాసంస్థల విద్యా నాణ్యతకు జాతీయ స్థాయిలో గుర్తింపుగా నిలిచింది. ఈ విజయంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది.

# 19న ఏబీఏడీపీ సభ

### రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి

**గోదావరిఖని, జనంసాక్షి :** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న జనరల్ బాడీ సమావేశం, నూతన కార్యవర్గం ఎన్నిక ఉంటుందని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ టి పి సి అయ్యప్ప ఆలయ అర్చకులు వామన్ శర్మ తో కలిసి చల్లా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గోదావరిఖని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపికలో అయ్యప్ప మాలధారణ స్వాములు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలతో పాటు ఇకముందు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు పర్స రామస్వామి,జిల్లా నాయకులు వద్దేపల్లి దినేష్,రాష్ట్ర నాయకులు అబ్బా గంగాధర్, జూపాక రాజయ్య, సట్టు శ్రీనివాస్, రమణయ్య, కోట రాజు, రవి, సతీష్, ప్రభంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ - కోలేటి భేటీ



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ కొలేటి దామోదర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ స్నేహపూర్వక సమావేశంలో భవిష్యత్ రాజకీయాలపై విస్తృతంగా చర్చలు జరగగా, రాష్ట్ర రాజకీయ వాతావరణంలో కొత్త ఊపిరి నింపేలా ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.రాజకీయాల్లో ఇలాంటి కలయికలు కేవలం మర్యాదపూర్వకమే కాకుండా, భవిష్యత్ వ్యూహాలకు సంకేతాలుగా మారుతాయి. ఈ సమావేశం కూడా అదే తరహాలో, తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీసేలా కనిపిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి దాహనం చేయడం జరిగింది



ముస్తాబాద్ ఏప్రిల్ 17 (జనం సాక్షి)33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగిందిదేశ సగం జనాభాకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడం అంత కష్టమైన పనా ప్రతిపక్షాల తీరు చూస్తుంటే వారికి అది ఇష్టం లేదని స్పష్టమైంది.రేపటి రోజున మహిళలు ఎక్కడ తమ అధికారాన్ని సవాలు చేస్తారో అనే అభద్రతాభావం, భయంతోనే ప్రతిపక్షాలు 'నారీ శక్తి వందన్ అధినియం' అమలుకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకున్నాయి.నాడు యూపీఏ పాలనలో మహిళల ఆరోగ్యాన్ని, ఆత్మగౌరవాన్ని గాలికొదిలేశారు. నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే మహిళా వ్యతిరేక బుద్ధిని కొనసాగిస్తున్నారు.మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33 %శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని, ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఈ బిల్లు మహిళల సాధికారతకు దోహదం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడం ద్వారా మహిళల ఆశలను దెబ్బతీసిందని విమర్శించారు.మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపించారు. మహిళలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకుం టోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,బాధ నరేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు,చిగురు వెంకన్న,కుడుకలజ నార్దన్, కరెడ్లరమేష్రెడ్డి,నర్రప్రశాంత్,పున్నంఅనిల్,పిట్లరాజు,కాసారపురవి,నవీన్,పల్లెతిరుపతి,యాదగిరి,కదిరేతిరుపతి,బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరికి నిరసన - బీజేపీ దిష్టిబొమ్మ దహనం



బాన్సువాడ ఏప్రిల్ 18 (జనం సాక్షి)బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమి తీసుకున్న వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "నారీ శక్తి వందన్ చట్టం" ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఈ చట్టం దోహదపడుతుందని, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర మరింత బలపడుతుందని తెలిపారు.అయితే పార్లమెంటులో ఈ బిల్లుకు కాంగ్రెస్ కూటమి ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేయడం మహిళల సాధికారతకు విరుద్ధమని ఆయన విమర్శించారు. మహిళల హక్కులను కాపాడాల్సిన పార్టీలు ఇలాంటి కీలక సమయంలో వ్యతిరేకంగా నిలవడం దురదృష్టకరమన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలు తమ ఓటుతో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిదుర సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్, పాశం ఆమని, భాస్కర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు అనిల్, సిద్ది బాలరాజ్, రామకృష్ణ, రూరల్ అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, మహిళా నాయకులు రేణుక, విజయలక్ష్మి, లక్ష్మి, ఐశ్వర్య, యమునా, సవిత, లావణ్య, సారిక, అంకిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



రుద్రంగి ఏప్రిల్ 18 (జనం సాక్షి)రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను, న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ. .తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ ప్రధాన డిమాండ్లు) వారు శుక్రవారం రుద్రంగి మండల తాసిల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమలులోకి తెస్తూ,ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్ జారీ చేయాలి.సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానంను పునరుద్ధరించాలి.2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయాలి.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.కావునా, ఇదే విషయాన్ని మీరు ప్రభుత్వ ఉన్నతాధికారులు,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారంతో పాటు న్యాయమైన డిమాండ్లను పరిష్కారం అయ్యేలా చేస్తారని ఆశిస్తున్నాము. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ట్రైనింగ్ సమయాన్ని మార్చాలని విజ్ఞప్తి

మల్లాపూర్, ఏప్రిల్ 18 (జనం సాక్షి) దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణలో భాగంగా జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో సూపర్వైజర్స్, ఎనిమరేటర్లకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. అందులో పాల్గొంటున్న సూపర్వైజర్ అనిమరేటర్లకు అత్యంత వేసవి వాతావరణ తీవ్రత దృశ్య ట్రైనింగ్ సమయాన్ని ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు వరకు ఉంది. దానిని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించాలని స్థానిక తహసిల్దార్ టి శ్రీనివాస్, మండల విద్యాధికారికి దామోదర్ రెడ్డి కి కోరుతూ ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కోకిల కృష్ణ, అంబటి భూమేశ్వర్, జంగంగంగాధర్, సంధి శ్రీనివాసరెడ్డి, భాగ్యలక్ష్మి, సుధాకర్, పుప్పాల రాజేందర్,జరుపుల సుధాకర్ మెలుగురి నరేష్, దేశరాజు రాజేష్, రాజశేఖర్,గణేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సర్కారు బళ్ళలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది

### మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి



మల్లాపూర్, ఏప్రిల్ 18(జనంసాక్షి) మండలంలోని రాఘవపేట గ్రామంలో ముందస్తు బడి బాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తో కలిసి ఇల్లిల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలియజేసి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టారు.మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం నుండి విద్యార్థులకు అవసరమ్యే అన్ని వసతులు బూట్లు ,టై ,బెల్ట్ ,కంపాస్ , నోట్ బుక్స్ ,టెక్స్ట్ బుక్స్ మెదలైన ప్రత్యేక కిట్ డిజిటల్ మరియు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ లాంటి ఆధునాతన పద్ధతులలో సుశిక్షితులు ,అనుభజ్ఞులు ఐన ఉపాధ్యాయులతో ఉత్తమ విద్యాబోధన తో పాటు విద్యార్థులకు పాలు , రోజుకొక రకమైన మెనూ తో బ్రేక్ ఫాస్ట్ అందించనున్నట్లు, ఆ విధంగా ప్రభుత్వ బడులలోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నాంది పలుకానున్నట్లు తెలిపారు.కర్యక్రమంలో ఉపసర్పంచ్ మద్దెల నర్సయ్య గ్రామ కార్యదర్శి మెహన్ వార్డు మెంబర్లు అమీనుద్దున్ ,రాము ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ ఉపాధ్యాయులు జగదీశ్వర్,రాజశేఖర్ గ్రామ ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నేటి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (జనంసాక్షి) వేములవాడలో నేడు జరిగే హిందూ సమ్మేళన ఉత్సవాలకు వేములవాడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం హిందూ ఉత్సవ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తకోట శివానంద స్వామీజీ హాజరవుతారన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని హిందుత్వమే పునాది,హిందూ ధర్మమే జీవనాధారం అని హిందుత్వం ఒక మతం కాదని, అది జీవన విధానమన్నారు. వేములవాడలో నిర్వహించే ఈ హిందూ సమ్మేళన ఉత్సవాలకు కులాలకు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని ఈ కార్యక్రమంలో గోమాత పూజ, సంస్కృతి ధర్మ రక్షణ కోసం యజ్ఞం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి ఉచితంగా రుద్రాక్ష, అమ్మవారి కుంకుమ ప్రసాదం ఇవ్వబడుతుందన్నారు. ఆయన వెంట భాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కౌన్సిలర్ కుమ్మరి శంకర్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ



బోధన్, ఏప్రిల్ 18 ( జనంసాక్షి ) : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాల బారిన నుండి కాపాడుకోవాలని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ కోరారు. శనివారం బోధన్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పట్టణ శివారులోని ఆచన్ పల్లి ఏఆర్ గార్డెన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూము పద్మ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారణకు జిల్లా సిపి సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో చైతన్య పరుస్తున్నాయన్నారు. అయితే ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించడంతోపాటు రోడ్డుపై వెళ్లినప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆమె కోరారు. ప్రమాదాలు తరచు జరిగే పాయింట్లను పోలీసులు గుర్తించి అక్కడ చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ తూము పద్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన పట్టణ సీఐ వెంకట్ నారాయణ, 19వ వార్డు కౌన్సిలర్ అఫ్రిన్ బేగం అజార్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు 41వ డివిజన్లో కార్పొరేటర్ మార్కపురి సూర్య నేతృత్వంలో మేయర్ డిప్యూటీ మేయర్ మున్సిపల్ అధికారులంతా పర్యటన చేయడం జరిగింది రామగుండం పరిశుభ్రంగా ఉంచాలని ఏకైక ధ్యేయంతో గౌరవ మేయర్ గారు ప్రతిరోజు ఉదయం డివిజన్ల బాటపడుతూ ప్రధాన నాళాలతో పాటు డివిజన్లో ఉన్న శానిటేషన్ సమస్యలకు పరిష్కారాన్ని చూపిస్తున్నారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి గారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లోని 41వ డివిజన్ ప్రజలకు నాళాలు చెత్త వేయకూడదని వేసిన వారికి 500 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా శానిటేషన్ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి రామగుండంలో నాలాల శుద్ధి కార్యక్రమాన్ని చేస్తున్నామని దీనికి కార్పొరేషన్ ప్రజలందరూ సహకరించాలని కోరారు రామగుండం పునర్నిర్మాణంలో రామగుండం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి నాలాలో చెత్త వేయకుండా ఇతరులు కూడా వేయకుండా బాధ్యత తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ ఒక అందమైన నగరంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. డివిజన్ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు వీగి పోవడానికి పూర్తి బాధ్యత బీజేపీదే

### బీజేపీ చేస్తున్న కుట్ర రాజకీయాన్ని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయటపెడతాం

### పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత



**హుజూరాబాద్ , ఏప్రిల్ 18 (జనం సాక్షి ) :** మహిళ రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి పూర్తి బాధ్యత బీజేపీదేనని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. బీజేపీ నాయకులు కావాలనే ఈ బిల్లు పెట్టలేదని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో లబ్ధి పొందాలని చూసారే తప్ప మహిళా సాధికారతపై పూర్తి స్పష్టత లేదని అన్నారు. డిలిమిటేషన్ బిల్లుకు మహిళా బిల్లుకు లింకు పెట్టడం సరైంది కాదని, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాహుల్ గాంధీ పార్లమెంట్ లో కొట్లాడితే దాని పూర్తి బాధ్యత బీజేపీ వహించకుండా అది కాంగ్రెస్ పార్టీపై నెట్టి మహిళలపై విద్వేషాన్ని రగిలించే ప్రయత్నం చేసిందని అన్నారు. నిజానికి మహిళా బిల్లు ప్రవేశ పెట్టడంలో అప్పుడు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ముందడుగు వేసిందని ఆ బిల్లు అమలుకు అప్పుడు సహకరించకుండా కేవలం ఎన్నికల లబ్ధి కోసమే బీజేపీ ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మహిళలకు నిజమైన న్యాయం చేకూర్చాలంటే మహిళా బిల్లును డెలిమినేషన్ బిల్లును వేరువేరుగా ప్రవేశపెట్టాలని వాటిని కలిపి పెట్టడం కరెక్ట్ కాదని తెలిపారు. ఎన్నికలలో లబ్ధి పొందడంలో చేసిన ప్రయత్నం విఫలం కావడంతో రాహుల్ గాంధీ పై, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై దుష్ప్రచారం చేయడం మొదలుపెట్టారని విమర్శించారు. ఈ ప్రచారాన్ని మహిళలంతా గమనిస్తున్నారని, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం మానుకోవాలని, బీజేపీ చేస్తున్న కుట్ర రాజకీయాన్ని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయటపెడతామని యేముల పుష్పలత హెచ్చరించారు.

# తెలంగాణ లోకల్ ఫోర్స్ ఆధ్వర్యంలో

### బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం



**ఎడపల్లి, ఏప్రిల్ 18 ( జనంసాక్షి ) :** తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మను శనివారం తెలంగాణ లోకల్ ఫోర్స్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేశ్ మహాజన్ మాట్లాడుతూ, పార్లమెంటు వేదికగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజల 60 యేళ్ల పోరాటంను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంక్ష ముక్కోటి ప్రజలదని, తెలంగాణ కోసం విద్యార్థుల బలిదానాలు, నాయకుల పదవీ త్యాగాలు, మేధావుల జీవితాలు పణంగా పెట్టీ సాధించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి అడ్డందిడ్డంగా అవమానకరంగా బీజేపీ ఎంపీ మాట్లాడుతుంటే తెలంగాణ నుండి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండడం చాలా సిగ్గుచేటన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీల మౌనం తెలంగాణ ఆత్మగౌరవాన్ని బీజేపీ పార్టీ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టినట్టేనని ఆయన ఆరోపించారు. బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పడంతో పాటు ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పదవులకు రాజీనామా చేసి తెలంగాణ అమరుల కాళ్లకు దండం పెట్టి యావత్ తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి లేకుంటే బీజేపీ నేతలను తెలంగాణ రాష్ట్రంలో తిరగనివ్వమని నల్ల సురేష్ మహాజన్ హెచ్చరించారు. పార్లమెంటు రికార్డుల నుండి బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య మాటలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ కార్యకర్తలు, వార్డ్ మెంబర్ సాయి చిరు, అబ్బులు, కృష్ణ, తెలంగాణ జాగృతి కార్యకర్తలు శ్రీధర్ గౌడ్, కట్టర్ శ్రీకాంత్, ఏవైఎస్ సభ్యులు జోగ్గరి నరేందర్, గంగా ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు శివ రామ ప్రసాద్, గణపతి, టిఆర్ఎస్ నాయకుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

**కథలాపూర్, ఏప్రిల్ 18(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని తండ్రియల గ్రామంలో శనివారం రోజున హిందూ సమ్మేళనం ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం. మన హిందూ సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా ఉత్సవ కరపత్రం ఘనంగా ఆవిష్కరించబడింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరూ ఐక్యంగా పాల్గొని హిందూ ధర్మం పరమ అద్భుత జీవన విధానం ఈ జీవన విధానం ఆలయాలు సంస్కృతి వివాహ వ్యవస్థ కుటుంబ వ్యవస్థ మొదలగునవి ప్రస్తుత తరుణంలో మన సనాతన హిందూ ధర్మం వైభవాన్ని చాటి చెప్పడానికి హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే దిశగా ఈ హిందూ సమ్మేళన కార్యక్రమం సోమవారం రోజున తాండ్రయాల గ్రామంలో సాయంత్రం ఐదు గంటలకు హనుమాన్ దేవాలయంలో నిర్వహించు ఈ కార్యక్రమంనికి హిందూ బంధువులు అందరూ హాజరు కాగలరని హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ కరపత్రాన్ని విడుదల చేశారు.



# జన గణనపై శిక్షణ తరగతులు

**ముత్తారం ఏప్రిల్ 18(జనంసాక్షి)**పెద్దపెల్లి ముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన గణన పై తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారి హరిప్రసాద్ అధ్యక్షతన ఏన్యుమరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోనలో ఉన్న గ్రామాల జన గణనకు సర్వే చేయుటకు ఏన్యుమరేటర్లను కార్యదర్శులను రెండు విభాగాలుగా విభజించి 6 రోజుల పాటు శిక్షణ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సుమారు 50 మంది ఈ శిక్షణకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా జన గణనకు సంబంధించి అన్ని విషయాలను శిక్షకులకు పూర్తిస్థాయిలో వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కార్యదర్శులు, ఏన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు .



# డెంటల్ (పళ్ల) వైద్య సేవలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలి



**ముస్తాబాద్ ఏప్రిల్ 17 (జనం సాక్షి)**మండల కేంద్రంలోని డెంటల్ పంళ్ల వైద్య సేవలు లేక జిల్లాకు తరలి వెళ్ళవలసి వస్తుంది. మండలంలోని రెండు డెంటల్ ప్రైవేటు నిర్వాహకులు అందినంత దండుకుంటూ అమాయక ప్రజలను మోసం చేస్తూ పన్ను పీకితే అధిక వసూల్. పనులు పెడితే మాయ మాటలు చెప్పి నిర్వాహకులు చెప్పినంత వసూలు చేస్తున్నారు. అన్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. వెంటనే పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం వారనికొక్కరోజన్నా డెంటల్ డాక్టర్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు

## రోడ్లపై పంటలు ఆరబెడితే కఠిన చర్యలు: రైతులకు పోలీసుల హెచ్చరిక

**రోడ్డుపైగానీ మొక్కజొన్న కంకులు, మక్కలు, వడ్లు తదితర పంటలను ఆరబెట్టరాదని పోలీసు అధికారులు రైతులకు హెచ్చరించారు**



**రాయికల్ జనంసాక్షి :**
మండలంలోని బోర్నపల్లి గ్రామంలో గోదావరి బ్రిడ్జి పైగానీ,మెయిన్ రోడ్డుపైగానీ మొక్కజొన్న కంకులు, మక్కలు, వడ్లు తదితర పంటలను ఆరబెట్టరాదని పోలీసు అధికారులు రైతులకు హెచ్చరించారు. ఈ మేరకు రాయికల్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ రమణ, ఆర్ అండ్ బి ఏఈ బి సంజయ్ రైతులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపై పంటలు ఆరబెట్టడం వల్ల వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేసినప్పటికీ కొంతమంది రైతులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఎవరు నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడిపెల్లి రాజవ్వ, ఉపసర్పంచ్ భూమేష్, మాజీ సర్పంచ్ లత రాజు, నాయకులు ఆంజనేయులు, రైతులు మల్యాల కిరణ్, కొత్త భూమేష్, తేజ, కొత్త రాహుల్, సీహెచ్ రామారావు, వాలే కృష్ణ,నాందేవ్,మల్లేశం, లక్ష్మయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ క్రికెట్ కప్ లో బిఆర్ఎస్

**జిల్లా అధ్యక్షుని చేతుల మీదుగామొదటి బహుమతి అందుకున్న.. టైటాన్ టీం..**



**గంభీరావుపేట ఏప్రిల్ 18 (జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ ఆవరణలో జరుగుతున్నటువంటి కెసిఆర్ క్రికెట్ కప్ క్రికెట్ టావర్నమెంట్ కు శనివారం రోజు ఫైనల్ మ్యాచ్, ఎంపిటిసి 3 టైటాన్ టీం కు ఎంపీటీసీ టు, ఈగల్ టీం రన్నర్ మ్యాచ్ పోటీ పడగా మొదటి బహుమతి గెలుచుకున్న, టైటాన్ టీం రెండో బహుమతి గెలుచుకున్న రన్నర్ టీంకు, బహుమతులు అందజేయడానికి ముఖ్య అతిథిగా జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య , కొండూరిసాంకేతి రావు,చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ క్రీడల వల్ల యువతకు శారీరకంగా మానసికంగా ఉల్లాసాని కలిగిస్తాయని, క్రీడల వల్ల స్నేహభావాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు, వచ్చే సంవత్సరం రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తో పాటు మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు, యువకులు, పాల్గొన్నారు.



## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో 19వ తేదీ ఆదివారం సాయంత్రం అడ్డగుంటపల్లి కెమెస్ట్రి భవన్ లో నిర్వహించే కాకతీయ మండల హిందూ సమ్మేళనంలోతీబబ విభాగ్ సహకార్యవాహ్ మాధవరపు రంగస్వామి, ఇస్కాన్ ప్రచారక్ హృషికేష్ ప్రభు, డా, సుదశ్రీ ప్రశాంగించనున్నారని హిందూ బంధువులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ శనివారం సాయంత్రం తిరుమల నగర్ పంచముఖ హనుమాన్ దేవాలయంలో భక్తులకు వివరించటం జరిగింది. అదేవిదంగా కళ్యాణ్ నగర్ నుండి హిందూసమ్మేళనం విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించటం జరిగింది. కళ్యాణ్ నగర్, ఉల్లిగడ్డ బజార్, తిరుమలానగర్, విజయానగర్, కాకతీయనగర్, అడ్డగుంటపల్లి, ఇందిరనగర్ ల లో ర్యాలీ తో పాటుఆయా బస్తీలలో కరపత్రాలు పంపిని చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో హిందూ జాగృతి ప్రతినిధులు రాసమళ్ళ జనార్దన్,క్యాతం వెంకటరమణ, మధుకర్జీ, ముస్కుల భాస్కర్,అరిగెల శ్రావన్ కుంబాలరాజు, జనగామ సాగర్,లక్ష్మీనారాయణ,తిరుపెల్లి ఐలయ్య, రాజేష్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుపై కాంగ్రెస్ వైఖరికి బీజేపీ నిరసన

**చందుర్తి ( జనం సాక్షి ):**
మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా బీజేపీ నాయకులు మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. శనివారం రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ మహిళా బిల్లుకు ఇండియా కూటమి వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా మహిళల పట్ల వారి వైఖరి బయటపడిందని విమర్శించారు.
రానున్న రోజుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును మళ్ళీ బీజేపీ సర్కార్ పార్లమెంట్ లో ప్రవేశపెడుతుందని మహిళా బిల్లు, పునర్విభజన బిల్లులు భవిష్యత్తులో అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి, పెరుక గంగరాజు నాయకులు,చిలుముల హన్మయ చారి, చింతకుంట గంగాధర్, మండల ఉపాధ్యక్షులు,గడిగొప్పుల జీవన్, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్ కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్, సీనియర్ నాయకులు దేవయ్య, మేడిశెట్టి శ్రీహరి,సిరికొండ తిరుపతి ,తోట శంకర్, ఏగోళం గణేష్,గంగాధర సురేష్, జలగం శ్రీనివాస్,మల్లేశం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు

**ముత్తారం ఏప్రిల్ 18(జనంసాక్షి)**



ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో సర్పంచ్ పోతిపెద్ది కవిత ఆధ్వర్యంలో వీధుల్లోని మురికి కాలువల్లో ఉన్న చెత్తను తొలగించి పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. శనివారం వీధుల్లోని కాలువల్లో చెత్తను తొలగించి క్లోరినేషన్ చేపట్టారు. అలాగే గ్రామంలోని రహదారులపై నిలిచిన నీటిని తొలగించారు. అంతేకాకుండా గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో శుభ్రం చేయించి దోమలు,ఈగలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్‌ను చల్లారు. సర్పంచ్ మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలమని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మురికి నీరు నిలవకుండా అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రజలు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులు చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి బుర్ల రాజేందర్, వార్డు సభ్యులు దాసరి దామోదర్, నారెడ్ల రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ఎరైవ్ - అలైవ్ ప్రోగ్రామ్ లో ఏసిపి వెంకటేశ్వర రెడ్డి**

**ఆర్మూర్, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**



ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తూ రోడ్డు భద్రత నియమాలను పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలంలోని చేపూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనదారులకు ఎరైవ్ – అలైవ్ ప్రోగ్రామ్ తో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ చేపూరు సర్పంచ్, పల్లె సర్పంచ్, రాంపూర్ సర్పంచ్, ఉప సర్పంచులను, ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ సబ్ డివిజన్ లో 2024లో 116 మంది ప్రమాదాల కారణంగా చనిపోయారని, 2025లో ప్రమాదాల సంఖ్య కాస్త 92 కు చేరిందని చెప్పారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలతో ప్రమాదాల సంఖ్యను తగ్గిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎన్ హెచ్ 44, 63 లలో సుమారు 10 బ్లాక్ స్పాట్లను ( ప్రమాద స్థలాలను) గుర్తించి వాహనాల వేగాన్ని తగ్గించేలా పోలీసుల బొమ్మలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం ఘనంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రోత్సవాల మధ్య కళ్యాణ వేడుకలను నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో తిలకించారు.

## కరీంనగర్‌లో వోపా ఆధ్వర్యంలో 85వ వివాహ పరిచయ వేదిక



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 18 ( జనం సాక్షి )**
కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఆధ్వర్యంలో 85వ వివాహ పరిచయ వేదిక ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి కళా భారతిలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి జి. శంకరయ్య మాట్లాడుతూ వివాహాలకు సిద్ధంగా ఉన్న యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా పరిచయ వేదిక వచ్చిన ప్రతి అమ్మాయికి పట్టుచీర ఇవ్వనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సత్తయ్య, బ్రహ్మచారి, చొక్కయ్య, పోతులూరయ్యాచారి, ముత్యం, రఘునాథ్, చంద్రమౌళి, నరేందర్ తదితర సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి దిష్టిబొమ్మ దగ్ధం

**కథలాపూర్, ఏప్రిల్ 18(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం లోని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పిలుపు మేరకు కథలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మహిళా బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.పార్లమెంట్ లో మహిళా బిల్లును ఇండియా కూటమి నాయకులు వ్యతిరేకించడం దారుణమన్నారు,ఇండియా కూటమి నాయకులు మహిళల పట్ల వివక్ష చూపే విదంగా వ్యవహరించడంపై బీజేపీ నాయకులు మండిపడ్డారు, మహిళా సాధికారతకు చీకటి రోజు అని నాయకులు అన్నారు. ఇండియా కూటమి డౌన్ డౌన్మహిళా బిల్లును అడ్డుకున్న ముర్ఖుల్లారా ఖబర్దార్కాంగ్రెస్ డౌన్ డౌన్.అంటూ నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు బద్రి సత్యం,కాసోజీ ప్రతాప్,వొడ్డాటి సునీల్,ఆరే శివకుమార్, పిడుగు ఆనంద్ రెడ్డి,



జిల్లా సత్యం, కల్లెడ ప్రసాద్,కంటే రాజాం, తునికి భూమయ్య, పాలేపు నరేష్, యాటకర్ల నరేందర్,కోరుట్ల రాజేష్,అన్నం మహేష్, దండవేణి గంగాధర్,పొన్నోజీ ప్రభూ, పంభాల రాజేందర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ మిత్ర పక్షాలు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ

### కళ్ళకు గంతలు కట్టుకొని రోడ్డుపై బైఠాయించిన బిజెపి నాయకులు

**గంభీరావుపేట ఏప్రిల్ 18 (జనంసాక్షి);**
భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నారి శక్తివంతం శక్తి వందన్ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఆ బిల్లును అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని రోడ్డుపై బైఠాయించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే మహిళల సాధికారతను అడ్డుకోవడమే. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం. రానున్న రోజులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట అంటే మడమ తిప్పని నాయకుడు మహిళల బిల్లును రానున్న రోజులలో ఆమోదం వరకు వదిలి పెట్టడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య పొన్నాలపల్లి సర్పంచ్ పొన్నాల మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున కోడె స్వప్న నాయకులు సీనియర్ నాయకుడు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ బండ దేవయ్య కృష్ణ కాంతి యాదవ్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ నవీన్ మధు నాయకుడు పాల్గొన్నారు.



## మహిళా బిల్లుకు వ్యతిరేకతపై బీజేపీ ఆగ్రహం

### ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం

**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండల కేంద్రంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో ఇండియా కూటమి అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు మిరియాల్ కార్ బాలాజీ నేతృత్వంలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, ఇండియా కూటమికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళా సాధికారతకు అత్యంత కీలకమైన మహిళా బిల్లును అడ్డుకోవాలని చూడటం శోచనీయమని మండిపడ్డారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తుంటే, ప్రతిపక్ష కూటమి అనవసర రాజకీయాలతో అడ్డుతగులుతోందని విమర్శించారు. మహిళా వ్యతిరేక ధోరణిని వీడాలని, లేనిపక్షంలో ప్రజలే తగినఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. 33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించరు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఖైరగొని సురేష్ మండల ఉపాధ్యక్షులు చింతల పరుశు రాములు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ దుర్గం తిరుపతి మల్లెవెల్లి విజయ్ పిల్లి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సర్పంచ్

**మంథని, ( జనంసాక్షి ) :**



పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యు వర్కర్స్ కు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రతిరోజు వారు చేస్తున్న సేవలకు ఎవరు మర్చిపోకూడదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్కు లక్ష్మీ సదానందం. వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్, కాసిపేట తిరుపతి, భోగి రాజేశ్వరి, దేవల లక్ష్మి, ఊదరి కవిత, సాదుల సుజాత , దేవరకొండ కోసం, సాదుల కళ్యాణి, భోగే సంపత్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## భార్య మృతితో భర్తకు ప్రమాద బీమా చెక్కు అందజేత..

**ముత్తారం ఏప్రిల్ 18(జనంసాక్షి)**



భార్య మృతి చెందడంతో రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును భర్తకు అందజేసినట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫ్ మేనేజర్ వినయ్ కుమార్ తెలిపారు.మేనేజర్ తెలిపిన వివరాల మేరకు పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామానికి చెందిన సల్ల స్వప్న ఇటీవల మృతి చెందారు.స్వప్న ముత్తారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఖాతా దారురాలిగా ఉన్నారు.అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబివై)కింద 436 రూ.లు ఇన్సూరెన్స్ సంవత్సరానికి చెల్లించారు.ఈమెకు నామినీగా ఉన్న భర్త సల్ల సతీష్ కు బ్యాంక్ తరుపున రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను మేనేజర్ శనివారం బ్యాంక్ లో అందజేసినట్లు మేనేజర్ తెలిపారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ చెల్లించే విధంగా ఉండాలని ఒకవేళ కుటుంబంలో ఎవరికైనా అనుకోని సంఘటన జరిగితే ఈ నగదు కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడుతుందని మేనేజర్ అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాషియర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ

**రామగిరి, ( జనంసాక్షి ) :**



పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లలో ఉపాధి హామీ పనులు చేస్తున్న 160 మంది కూలీలకు శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం చల్లటి మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేశారు. కల్వచర్ల శివారులోని రామగిరిఖిల్లా ఆనుకుని పనిచేస్తున్న కూలీలకు ఎండవేడిలో దాహార్తి తీర్చి ఉపశమనం కల్పించేందుకు శ్రీ సత్యసాయి బాబా వారి ప్రేరణతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు భజన మండలి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యుడు రాజయ్య, సింగరేణి రామగుండం ఓసీ1 అదనపు మేనేజర్ బొంకూరి మోహన్-రేఖ దంపతులు, దండు కనకయ్య, వేగోలపు లక్ష్మీనారాయణ, మెట్టు ప్రభాకర్, రేండ్ల అనిత, కందికట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చల్లని మజ్జిగ అందుకున్న కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ

**కోనరావుపేట(జనంసాక్షి):**
మండలంలోని బావుసాయిపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ కార్యమాన్ని నిర్వహించారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా , ఐసీడీసీ అంగన్వాడీ కనకలక్ష్మి మాదవి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# ఇండో - యూఎస్ ట్రేడ్ డీల్ రద్దు చేయాలి

## మహా ధర్నాలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు

**మంథని, ( జనంసాక్షి ) :**
హైదరాబాద్ ఇందిరాపార్క్ సమీపంలోని ధర్నా చౌక్లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్కు వ్యతిరేకంగా మహా ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిట్ తో కలిసి



టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శ్రీను బాబు మాట్లాడుతూ.. దేశ ప్రయోజనా లను అమెరికా చేతిలో తాకట్టుపెట్టి, భారత ప్రజలకు, ప్రత్యేకించి రైతులకు అన్యాయం చేసే విధంగా ఉన్న ఈ ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక స్వావలంబ నను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే నిర్ణయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. రైతులు, కార్మికులు, సాధారణ ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

## జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య






**ఎడపల్లి, ఏప్రిల్ 18 ( జనంసాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం , ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం 6వ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళ్ పహాడ్ చౌరస్తా వద్ద ప్రజలతో మరియు డ్రైవర్లతో అవగాహన కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ద్వారా రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం "అరైవ్ అలైవ్ " కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం , మద్యం సేవించి వాహనం నడపడం , డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం , ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి , తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలియజేసారు. కోవిడ్ సమయంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది మృతిచెందగా 2025 లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వలన 302 మంది తమ ప్రాణాలను కోల్పోయారని తెలియజేశారు. కావున రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరిగి మరణాలు జరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని ఇట్టి కృషి అనేది ప్రతి ఒక్కరీ,నుండి మొదలవ్వాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో అట్టి ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ తరలిస్తారో , అతనికి ప్రభుత్వం నుంచి ప్రోత్సహించుట కోసం సహార్వీర్ పథకం కింద ఉండేటటువంటి 25 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసేటటువంటి పాంప్లెంట్లు మరియు పోస్టర్లను విడుదల చేసారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీ.ఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై రమ, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, యువకులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)**

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారతీయ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ సామాజిక అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, సమాజంలో అవగాహన అవసరమని నాయకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూల విద్యాసాగర్, బజరంగ్ దళ్ జోనల్ కన్వీనర్ తోట ప్రదీప్ కుమార్, జిల్లా కన్వీనర్ కన్నం శంకర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న కొన్ని సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కుటుంబాలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలతో నిరంతరం సంభాషణ కొనసాగిస్తూ, వారి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.యువత సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పెద్దలకు లేదా సంబంధిత సంస్థలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట రాజేందర్, ధర్మ ప్రచార ప్రముఖులు విఠలాచారి, ఉపాధ్యక్షులు బొమ్మకంటి కిషన్, నగర ఉపాధ్యక్షులు మెరుగు అంజనేయులు, బజరంగ్ దళ్ కో-కన్వీనర్ గుజ్జంటి రాజేందర్, నగర కన్వీనర్ మహేష్, గోరక్ష ప్రముఖ్ అందే వంశీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19 నుంచి నగునూర్‌లో దుర్గాభవానీ ఆలయ వార్షికోత్సవం



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)** నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయ వార్షికోత్సవాలు ఈ నెల 19 నుంచి 21 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగళ లక్ష్మణ్ తెలిపారు. 19వ తేదీ ఆదివారం ఉదయం గురుప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, గణపతి హోమం నిర్వహిస్తారు. సాయంత్రం రాజోపచార పూజ జరుగుతుంది. 20వ తేదీ సోమవారం ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, జగత్రసూతి అలంకరణ (పసుపుతో అలంకరణ), చండీ హోమం, సుబ్రహ్మణ్య హోమం, సౌందర్యలహరి, శివానందలహరి పారాయణం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం మహా హారతి, సాయంత్రం శ్రీ సుందరేశ్వర స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం జరుగుతుంది. 21వ తేదీ మంగళవారం జగద్గురు శంకరాచార్య జయంతి సందర్భంగా శంకరాచార్యులకు విశేష అభిషేకం, హారతి, నీరాజనం, స్తోత్ర పారాయణం, రుద్ర హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించి, అనంతరం శ్రీ దుర్గాభవానీ సుందరేశ్వరుల కల్యాణం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు రావద్దని ఫ్లెక్సీలు పెట్టడం కరెక్ట్ కాదు

### అని సూచించిన ప్రైవేట్ స్కూల్ యజమాన్యం

**కథలాపూర్ ఏప్రిల్ 18( జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలో ప్రవేట్ స్కూల్ యాజమాన్యం మాస్ట్రో కిడ్డీజ్ స్కూల్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రైవేట్ టీచర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో ప్రవేట్ స్కూల్ రావద్ద ని ఫ్లెక్సీలు పెట్టడం ని ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు పంపడం లేదు, నాణ్యమైన విద్య ఎక్కడ ఉంటుందో అక్కడికి విద్యార్థులు వెళతారు, అంతేకానీ గ్రామాలలో సర్పంచులు ఇలా ప్రవేట్ పాఠశాలల బస్సులు అడ్డుకోవడం శోచనియమని అన్నారు.గ్రామాలలో కొంతమంది ప్రజా ప్రతి నిధులు ప్రైవేట్ స్కూలుకు పంపిస్తే వారి కుటుంబం రేషన్ కార్డు తొలగి స్తామని భయభ్రాంతులకు గురిచేసారు అది వారికి తగదని వారు అన్నారు.

## జాతీయ స్థాయిలో మరోసారి మెరిసిన "కృష్ణవేణి"

**రామగిరి, ( జనంసాక్షి ) :** హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో లీడ్ సంస్థ వారు శుక్రవారం నిర్వహించిన శిక్ష్యా అవార్డ్స్ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో 3500 ల పాఠశాలల నుండి ముందజలో గల 300 ల పాఠశాలలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా అందులో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పినాకిల్ ప్లస్ విభాగంలో జాతీయ స్థాయిలో రెండో స్థానమును కైవసం చేసుకుంది. మొదటి మూడు స్థానాల కోసం తమిళనాడు , తెలంగాణ మరియు కేరళ స్టేట్స్ కి చెందిన పాఠశాలలు పోటీపాటగా తెలంగాణ నుండి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ద్వితీయా స్థానంలో నిలవడం విశేషం. ఈ కార్యక్రమంలో లీడ్ సీఈఓ,




ఫౌండర్ సుమిత్ మెహతా, అకాడమిక్ హెడ్ లోలక్ బేబీ, సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్ చేతుల మీదు గా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తమకు ఈ అవార్డ్స్ రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## విస్డం హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- ○ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే విస్డం స్కూల్ లక్ష్యం..
- ○ సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో కరస్పాండెంట్ కంది సంధ్య..
- ○ ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు..



**చిగురుమామిడి ఏప్రిల్18 (జనంసాక్షి):** పాఠశాలలో నిర్వహించే గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్నారి విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచడమే కాకుండా,వారిలో మరింత సృజనాత్మకత పెంపొందిస్తాయని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య,ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణలు తెలిపారు. శనివారం మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రీ-ప్రైమరీ,కేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్న పిల్లల తొలి విద్యా మైలురాయిని పురస్కరించుకుని ఎంతో ఘనంగా,ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు,టోపీలు ధరించి సర్టిఫికెట్లు అందుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విస్డం స్కూల్ యాజమాన్యం నిత్యం పనిచేస్తుందని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తిస్తూ,కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని,విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి,ప్రాథమిక విద్యకు ఇలాంటి కార్యక్రమాలు పునాది వేస్తాయన్నారు. పునాది స్థాయి విద్యను విజయవంతంగా పూర్తి చేసినందుకు గుర్తుగా ఉండేందుకు పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించి సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు చెప్పారు. పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. చిన్నారుల ఆటపాటలు,నృత్యాలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట రమేష్,ప్రవీణ,అప్పాల రమేష్,ఎంద్ర రాజు,బోలిశెట్టి సురేశ్,విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అవమానపరిచిన ఎం,పీ, క్షమాపణ చెప్పాలి

## టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)**

తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించేలా పార్లమెంటులో వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు . శనివారం సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ గురించి మాట్లాడే అర్హత తేజస్వి సూర్యకు ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ అనేది కోట్లాది ప్రజల త్యాగాల ఫలితమని, ఆ ఉద్యమానికి ప్రాణం పెట్టి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ ను అవమానించే హక్కు ఎవరికి లేదని స్పష్టం చేశారు. పార్లమెంటులో ఇలాంటి వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు స్పందించకపోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అదే టీఆర్ఎస్ ఎంపీలు ఉంటే తేజస్వి సూర్యలాంటి వారికి అక్కడికక్కడే గట్టి



సమాధానం ఇచ్చేవారని హెచ్చరించారు.తెలంగాణపై ప్రేమ ఉందని చెప్పుకునే కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని, ఇది తెలంగాణ ప్రజల్ని అవమానించినట్టేనని తీవ్రంగా విమర్శించారు.తేజస్వి సూర్య వెంటనే యావత్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్.కె అఫ్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, సిరిమల్లె హరీష్, భాను రాజు, అమీర్, సయ్యద్ శేఖర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో మహిళా బిల్లును వ్యతిరేకించడం చారిత్రాత్మక తప్పిదం

### ○ మహిళా వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ
### ○ బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్

**గన్నేరువరం, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**

గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు, నియోజకవర్గాల పెంపు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన కాంగ్రెస్, ఇండియా కూటమి ఎంపీల వైఖరిని నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చారిత్రాత్మకం గా తీసుకున్న మహిళ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు, నియోజకవర్గాల పెంపు బిల్లును వ్యతిరేకించడం హేయమైన చర్య అని అన్నారు. రాహుల్ గాంధీ , ఇండియా కూటమి ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుంది అన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మచ్చ బాలరాజ్,మచ్చ సాయి కృష్ణ, సంధవేని ప్రశాంత్,టేకు అనిల్, సిరిగిరి తిరుపతి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



### కల్దుర్కిలో 4వ రోజుకు చేరుకున్న

## అఖిండ శివనామ సప్తహా

**బోధన్, ఏప్రిల్ 18 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం, కల్దుర్కి గ్రామంలో అఖండ శివనామ సప్తహ శనివారం నాటికి 4 వ రోజుకు చేరుకుంది. గత నాలుగు రోజుల నుండి శివనామస్మరణతో గ్రామం మారు మ్రోగింది. గ్రామంలోని సోమలింగేశ్వర ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో తరలివచ్చి అఖండ శివనామ సప్తహలో పాల్గొన్నారు. శివనామ కీర్తనలు స్మరణతో మహిళలు పెద్దలు భక్తి భావంతో దేవదేవున్ని కొనియాడారు. ఈ మేరకు నేడు గుడిమెట్ల మాదప్ప మహారాజ్ ప్రజలను ఉద్దేశించి ప్రవచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, సిరిగిరి అశోక్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ప్రజలకు

## బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**రుద్రంగి ఏప్రిల్ 18 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్, పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ లోక్‌సభలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ అమరవీరులను, కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలను అవమానించడమేనని రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ చేలుకల తిరుపతి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.... వందలాది మంది ప్రాణ త్యాగాలతో సిద్ధించిన తెలంగాణను దేశ విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ సమాజంపై విషం చిమ్మిన ఆయనను వెంటనే ఎంపీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడినందుకు ఎంపీ బేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆయన చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలని కోరారు. ఢిల్లీలో తెలంగాణ తల్లికి అవమానం జరుగుతుంటే ఇక్కడి బీజేపీ నాయకులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తే సహించేది లేదని, ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సిరికొండ మండలం కుర్దుల్ పేట్ గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సిరికొండ ఏప్రిల్ 18(జనం సాక్షి).**

సిరికొండ మండలం కుర్దుల్ పేట్ గ్రామంలో IDCMS ఆధ్వర్యంలో లో వరి కొనుగోలు కేంద్రం ను సర్పంచ్ గాండ్ల నవనీత సతీష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వర్డు మెంబర్స్ గోవర్ధన్, నర్సయ్య ,ఎఆఅ సభ్యులు సుమన్, లింగం, రైతులు గంగారాం ,రాములు ,ఆదిత్య సెంటర్ ఇంచార్జ్ సుధాకర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ గ్రామంలో ముందస్తు బడిబాట

**ఎడపల్లి, ఏప్రిల్ 18 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో విద్యా చైతన్యానికి శ్రీకారం చుట్టారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో బ్యానర్లు పట్టుకుని గ్రామ వీధుల్లో నడుస్తూ, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఉదయం వేళనే ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సదుపాయాలను వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాసులు వంటి సౌకర్యాలతో పాటు విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక బోధనలు కూడా అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో కల్చరల్ కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, ప్రతిభను




వెలికితీసే వివిధ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జోన్స్ మాట్లాడుతూ, మా పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ఈ పథకం ద్వారా పాఠశాలలో ఆధునిక సదుపాయాలు, డిజిటల్ విద్య మరింత అభివృద్ధి చెందుతున్నాయని, ప్రత్యేక బోధన పద్ధతులతో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమ విద్య అందిస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**ఆర్మూర్, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**

ఆర్మూర్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో అధికారులు వివిధ నేరాల్లో పట్టుకున్న ద్విచక్రవాహనాలకు శనివారం ఎక్సైజ్ అధికారి ఏ.అంజిత్ రావు ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో కొంతమంది రూ.5వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొన్నారు. కాగా, వేలంలో 8 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించగా 5 ద్విచక్ర వాహనాలు అమ్మకం జరిగి రూ.74,340 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు అంజిత్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి లో శస్త్ర చికిత్స

**- 14 సంవత్సరాల బాలుడికి ఖరీదైన (టైటానియం స్క్రూలతో) క్లిష్టమైన శస్త్ర చికిత్స**

**- వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్**



**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణానికి కి చెందిన 14 ఏళ్ల బాలుడు వారం క్రితం కరీంనగర్ లో రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. వెంటనే కరీంనగర్ లో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలోకి వెళ్ళగా ఇది అత్యంత క్లిష్టమైన సర్జరీ మరియు దానికి ఖర్చు ఎక్కువగా అవుతుంది అని చెప్పడం జరిగింది. పేషంటు తల్లిదండ్రులు వారం తరువాత ఏమీ చేయని స్థితిలో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ని కలిసి వారి సమస్య ను వ్యక్తపరచడం జరిగింది. వెంటనే సూపర్డెంట్ స్పందించి అక్కడి ఆర్థో సర్జన్స్ కి ఆ బాలుడి ని చూపించడం జరిగింది. డాక్టర్లు చూడగా ఆ బాలుడి కుడి టిబియా (మోకాలి ఎముక) యొక్క వెనుక-మధ్య భాగంలో తుక్కు తుక్కుగా విడిపోయిన అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటం, అలాగే కుడి మోకాలి అంతర్గత గాయాలు ఉన్నట్లు గమనించారు. ఆదివారం ఆ బాలుడికి కార్పొరేట్ ఆసుపత్రిలో చేసే ఖరీదైన (టైటానియం స్క్రూలతో) క్లిష్టమైన శస్త్ర చికిత్స అగు ఎముకను సరిచేసి ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ (ఓ ఆర్ ఐ ఎఫ్)చేసి రక్షించారు.ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ కుమార్ గౌడ్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ వినయ్ కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్, అనేస్తేషియా డాక్టర్ రామం పాల్గొన్నారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.





# జనగణన పనులను సమయానికి పూర్తి చేయాలి

కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ గురించి అవగాహన కల్పించాలని, కనీసం 20 శాతం మంది ఈ విధానం ద్వారా వివరాలు అందిస్తే ఫీల్డ్ సిబ్బందిపై భారం కొంత తగ్గుతుందని సూచించారు.హౌస్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుండి ప్రారంభమవుతుందని, ప్రతి ఇంటి నుంచి అవసరమైన సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించాలని తెలిపారు. ఫీల్డ్ సర్వే సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్యుమరేటర్లు సమగ్రంగా పనిచేయాలని ఆదేశించారు.ఎన్యూమరేషన్ ప్రక్రియ ఎండాకాలంలో జరుగుతున్నం దున, పని సమయాలను ఉదయం తొందరగా, సాయంత్రం వేళల్లో ప్రణాళిక చేయాలని సూచించారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాలని అన్నారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో నిరంతరం అప్డేట్ చేయాలని, డేటా ఎంట్రీలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జనగణన కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాదని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశాల్లో ఎంపీడీవోలు, తహసిల్దారులు,పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీల్లో పెద్దపల్లి విద్యార్థిని ప్రతిభ

○ ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహం (సుల్తానాబాద్) విద్యార్థిని శ్రావ్యకు ప్రథమ బహుమతి

○ హైదరాబాద్‌లో మంత్రుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్న విద్యార్థి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో, సుల్తానాబాద్ ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహానికి చెందిన సందవేణి శ్రావ్య తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఏప్రిల్ 14న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రావ్య పురస్కారాన్ని అందుకుంది.మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ (సీతక్క), సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా రూ 2,000)-నగదు బహుమతి, ప్రశంసాపత్రం, మెమెంటోను అందుకున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థి శ్రావ్య ను కలెక్టరేట్ లో ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటూ విద్యార్థులు ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సహాయ సంక్షేమ అధికారి వసతి గృహ సంక్షేమ అధికారి వి. మాధవి తదితరులు పాల్గొన్నారు.



# పాడి గేదెల పెంపకం పథకానికి దరఖాస్తు గడువు ఏప్రిల్ 23 వరకు పొడిగింపు

**- జి. శ్రావణ్ కుమార్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
వార్షిక ప్రణాళిక 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 23 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులుజి.శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ , మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 20లోపు హెచ్టిటిపిఎస్//టి జి ఓ బి ఎంఎంఎస్.సీగ్.గౌ ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వాహక సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆపదలో గురువుకు అండగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు

**- రూ.52 వేల ఆర్థిక సహాయం అందజేత - ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థులు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :**
డ్యాన్స్ నేర్పిన గురువు ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న విద్యార్థులు మానవతను చాటుకున్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న డాన్స్ మాస్టర్ అవినాష్‌కు ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల పెరాలసిస్ బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అవినాష్‌కు తోడుగా నిలవాలని విద్యార్థులు నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి రూ.52,వేలు సేకరించి, అవినాష్ తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ,గురువుల పట్ల గౌరవం,కృతజ్ఞత భావం విద్యార్థుల్లో ఉండటం గర్వకారణమని తెలిపారు. ఇలాంటి సహాయక కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయినులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేటర్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమము



గ్రామీణ ప్రాంతానికి సంబంధించినటువంటి ఇండ్ల గణనకు మొత్తం మూడు బ్యాచులుగా ఒక్కో బ్యాచ్ నకు 40 మందితో కూడినటువంటి ఎనుమరేటర్ సూపర్వైజర్లతో రెండో బ్యాచ్ తేదీ 23 ఏప్రిల్ 2026 నుండి 25 ఏప్రిల్ 2026 వరకు మూడో బ్యాచ్ 28 ఏప్రిల్ 2026 నుండి 30 ఏప్రిల్ 2026 వరకు జరగబోవునని సెన్సస్ చార్జ్ ఆఫీసర్ తహసీల్దార్ తెలిపారు.ఇట్టి శిక్షణా తరగతులకు ఫీల్డ్ ట్రైనర్స్ గా జి కోటేశ్వరరావు సుద్దాల ప్రాథమికోన్నత పాఠశాల,పి.లచయ్య నారాయణ రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల వారు వ్యవహరిస్తున్నారని టెక్నికల్ విషయాలకు సంబంధించి ఏ ఎస్ ఓ భవాని,వ్యవహరిస్తున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమమునకు విచ్చేసినటువంటి సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రంగా ఉన్నకారణంగా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఖచ్చితమైన సమాచారాన్ని సరైన సమయంలో సేకరించవలసిందిగా కోరారు. ఫీల్డ్ పైన గ్రామం లో ఏమైనా సందేహాలు ఉంటే గ్రామంలోని గ్రామపంచాయతీ ఆఫీసర్లను గాని గ్రామ పాలన అధికారులను సంప్రదించవలసిందిగా కోరారు.ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతూ టీచర్లచే సంయమనంతో ఖచ్చితమైన సమాచారం సేకరించబడుతుందని ఈ బృహత్తర కార్యక్రమానికి దేశ అభివృద్ధికి సంబంధించినటువంటి సమాచార సేకరణను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అప్పగించడం ఉపాధ్యాయులకు గర్వకారణమని తెలియజేస్తూ, అందరూ కూడాను వారి వారికి కేటాయించిన బ్లాక్ లయందు సమాచారాన్ని సేకరించి మొదటి దశలోని ఇండ్ల గణనను విజయవంతంగా పూర్తి చేయాలని తన ఆశాభావం వ్యక్తం చేశారు.ఆ తదనంతరం ఫీల్డ్ ట్రైనర్లు మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలోని విషయాలను సెషన్ వారీగా ఎనుమరే టర్లకు, సూపర్వైజర్లకు ఇండ్ల గణనలోని భావనలను ,లేఅవుట్ మ్యాపును ,హెచ్ఎల్ఓ ఆప్ నకు సంబంధించిన విషయాలను అవగాహన కల్పించారు.

# ఈనెల 20న జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**◆ సీఎం సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి**

**◆ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** ఈనెల 20 న మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని శనివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో,ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మండల, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచ్ లు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, సాయిరి మహేందర్, దుగ్యాల సంతోష్ రావు, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, తొర్రి కొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, చింతల రాజు,పలు మండలాల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లు,పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో,అరైవ్,ఆ లైవ్,కార్యక్రమం

**- రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన - డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం,హెల్మెట్ల పంపిణీ**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా, సుల్తానాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సుల్తానాబాద్, ఎస్సైపెట్టెం చంద్రకుమార్ ఆధ్వర్యంలో పాఠశాల బస్ డ్రైవర్లు, లారీ, వాన్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రామ్ రెడ్డి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, డ్రైవర్లకు రక్షణాత్మక డ్రైవింగ్ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు అవసరం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, అతివేగం నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వంటి కీలక అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా,ట్రాఫిక్ నియంత్రణను మెరుగు



పరిచేందుకు ముఖ్య జంక్షన్‌ల వద్ద సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లం



ఘించిన వారికి అవగాహన కల్పించేందుకు 35 హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,వైస్ చైర్మన్ అంతటి పుష్పలత ,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు,కౌన్సిలర్లు గాజుల రాజమల్లు,ఉట్ల వరప్రదీప్, బాకం సాయికిరణ్, తొ ర్రి కొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, చింతల రాజు, పాల్గొన్నారు.

# భారత చరిత్రలో ఒక చీకటి దినం

**◆ మహిళా శక్తిని అడ్డుకుంటే పార్టీలకు పుట్టగతులు ఉండవు**

**◆ మహిళా హక్కులపై ప్రతిపక్షాల గొడ్డలిపెట్టు. తుమ్మ రాజ్ కుమార్!!**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 18 (జనంసాక్షి) :** మహిళా సాధికారత గురించి వేదికల మీద గంభీర ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి నాయకులు,మీ అసలు రంగు పార్లమెంటు సాక్షిగా భ యటపడిందని తుమ్మ రాజ్ కుమార్ హెచ్చరించారు. మహిళా శక్తి వందన అధినియం బిల్లు పట్ల మీ వైఖరి చూస్తుంటే, మీది ఇండియా కూటమి కాదు, ఒక మహిళా వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతోందన్నారు.దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం అక్షరాలా మహిళలకు మీరు చేసిన ద్రోహం.విపక్షాల మొండి వైఖరి వల్ల నేడు దేశ మహిళలు తమ హక్కులను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్డుకుంది బిల్లును కాదు.. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని.ప్రధాని నరేంద్ర మోదీ,హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి కుంటి సాకుకు, ప్రతి ప్రశ్నకు నిండు సభలో అత్యంత స్పష్టతతో సమాధానమిచ్చారు. అయినా సరే, కేవలం రాజకీయ లబ్ధి కోసం, క్రెడిట్ రాకూడదనే అక్కస్సుతో ఈ బిల్లును అడ్డుకోవడం చూస్తుంటే, కాంగ్రెస్ నిజ స్వరూపం మరోసారి బయటపడిందని,గతం నుండి నేటి వరకు.. విచ్ఛిన్నకర రాజకీయాలే వీరికి ముఖ్యమని,అధికారంలో ఉన్నప్పుడు నిర్లక్ష్యం,దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మహిళా బిల్లును కేవలం ఎన్నికల మేనిఫెస్టోలకే పరిమితం చేసిందన్నారు. కానీ చిత్తశుద్ధితో అమలు చేయలేదన్నారు.పదే పదే అదే కుట్రలు జరుపుతూ,మహిళా హక్కులకు తూట్లు పొడవడం కాంగ్రెస్‌కు,వారి మిత్రపక్షాలకు ఇది మొదటిసారి కాదు,ఇది వారు ప్లాన్ ప్రకారం రిపీటెడ్ గా చేస్తున్న కుట్ర గా అభివర్ణించారు.నేడు అడుగడుగునా ఆటంకాలు,మోదీ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన అడుగు వేస్తుంటే, మద్దతు ఇవ్వాల్సింది పోయి, అడ్డుతగలడం వీరి ద్వంద్వ నీతికి నిదర్శనమని రాజకుమార్ నిలదీశారు. కుట్రల కూటమిగా 'ఇండియా' కూటమి నాయకులకు మహిళల అభివృద్ధి కంటే తమ రాజకీయ మనుగడే ముఖ్యమని నేటి ఘటనతో స్పష్టమైందన్నారు.మహిళా శక్తికి అడ్డుకట్ట వేయాలని చూస్తున్న ప్రతిపక్షాలకు, కాంగ్రెస్ కూటమికి రాబోయే 2029 ఎన్నికల్లో దేశంలోని ప్రతి ఆడబిడ్డ తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని తుమ్మ రాజ్ కుమార్ హెచ్చరించారు.



# తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం!!

**- జడ్జి దుర్గం గణేశ్ - న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 18 (జనంసాక్షి) :** రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం తలసేమియా బాధితులకు కోసం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో స్థానిక కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ తో పాటు పలువురు న్యాయవాదులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, యువకులు రక్తదానం చేసారు. ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వినయ్ కుమార్, బ్లడ్ సెంటర్ మేనేజర్ డాక్టర్ నిరంజన్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. శ్రీకర కో ఆపరేటివ్ సొసైటీ బ్రాంచి మేనేజర్ అంతటి సంతోష్ కుమార్ రక్తదాతలకు పండ్లు , ద్రాక్ష పండ్ల రసాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా తలసేమియా బారిన పడిన చిన్నారుల ప్రాణాలను కాపాడిన వారమవుతామని అన్నారు. రక్తదానం ప్రాణ దానం తో సమానమని అన్నారు. అనంతరం ప్రతిమ హాస్పిటల్ వారి సర్టిఫికెట్స్ ను జడ్జి గణేష్ రక్తదాతలకు అందజేశారు. సరిపిహెక్ట్స్ ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, న్యాయవాదులు పడాల శ్రీరాములు, బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యామ్ సుందర్, కోడం అజయ్, చీకటి సంతోష్, వంగల యుగేందర్ రెడ్డి, బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, లెక్కల గంగాధర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**

**- ఘనంగా ఫేర్వెల్ వేడుకలు**





**సుల్తానాబాద్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శనివారం,ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బిరుదు రాధా కృష్ణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యం కోసం క్రమశిక్షణతో చదవాలన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు న్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, వార్డు కౌన్సిలర్లు గాజుల రాజమల్లు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను స్పాన్సర్ చేసి, ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా బాకం సాయికిరణ్ పలువురు అభినందించారు.అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవేందర్ కుమార్, కిరణ్, హేమన్ రాజ్, ప్రణయ్, చోటు, రాకేష్, అధి, వినయ్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం దివాకర్, టీచర్ సునీత సతీష్, అంగన్‌వాడీ టీచర్ సరోజిని పాఠశాల విద్యార్థులు,సిబ్బంది,వార్డు ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.